మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 15 గురువారం 12 - 06 - 2025 పేజీలు: 8 వెల: 4

## ఘనంగా ఒలంపిక్ డే రన్ సెలబ్రేషన్స్-2025 లోగో ఆవిష్కరణ



3లో..

యువకుడిది తప్పే.. అధికారుల చర్యను

## ఖండించిన భారత్

### భారతీయుడిపై అమెరికాలో దురుసు ప్రవర్తన

### వైరల్ వీడియోపై భారత్ స్పందన



మన గళం, న్యూఢిల్లీ : అమెరికాలోని నెవార్క్ విమానాశ్రయంలో ఇటీవల ఒక భారతీయ యువకుడి పట్ల అక్కడి భద్రతాధికారులు వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దుమారం రేగింది. తాజాగా ఈ ఉదంతంపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ

2లో..

11 మంది చావుకు ఆర్సీబీనే కారణం..

## కోర్టులో షాకింగ్ ట్విస్ట్!

### ఈ ఉదంతంపై కర్ణాటక హైకోర్టులో విచారణ సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం సీరియస్



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్-2025 ముగిసినా ఇంకా ఆర్సీబీ గురించి అంతా మాట్లాడుకుంటూనే ఉన్నారు. తొలి సారి విజేతగా నిలవడంతో కోహ్లీ జట్టును అంతా ప్రశంసల్లో ముంచెస్తున్నారు. అయితే విక్టరీ పరేడ్ విషయంలో మాత్రం భారీగా విమర్శలు మూటగట్టుకుంటోంది ఆ ఫ్రాంచైజీ. హడావుడిగా సెలబ్రేషన్స్

2లో..



## మోదీ కేబినెట్ కీలక నిర్ణయం

మన గళం, న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన రెండు ముఖ్యమైన డబ్లింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులకు మొత్తం రూ.6,405 కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది రైల్వేల కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా సరుకు రవాణా, ప్రయాణీకుల రవాణా సామర్థ్యాన్ని

2లో..



## చదువుకునే పిల్లలందరికీ

# తల్లికి వందనం

- కొత్త విద్యా సంవత్సరం వేళ 'తల్లికి వందనం' పథకానికి సీఎం ఆమోదం
- చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ప్రతి తల్లికీ లబ్ధి
- 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8745 కోట్లు జమ

మన గళం, అమరావతి : తల్లులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా గురువారం తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. ే (జూన్ 12) తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద వారివారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయనుంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది సర్కార్. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు అర్ధరాత్రి నుంచే నిధులు

2లో..

## బిజెపికి ఎదురు నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్



- తెదేపా, జనసేన, వైకాపాలకు సత్తా లేదు
- వైఎస్సార్ కుమారుడై ఉండి జగన్ మోదీకి మోకరిల్లారు
- ప్రజల పార్టీ కాంగ్రెస్
- పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల

(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) :

దేశంలో,రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ఎదురు నిలిచే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా కేంద్రంలోని స్థానిక పాతబస్తీలో ఉన్న కళా వెంకట్రావు భవనంలో ఏర్పాటు చేసిన నేతల,కార్యకర్తల సమావేశానికి ముందు పాత్రికేయులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆమె ఆరోపించారు. తద్వారా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని ఆ పార్టీ అవమాని

2లో..



రానున్న ఐదు రోజులు

## భారీ వర్షాలు

మన గళం, విశాఖపట్నం : పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా తీరాన్ని అనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అలాగే రుతుపవనాలు చురుకుగా కదులుతోన్నాయి. వీటి ప్రభావంతో రానున్న ఐదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న 24 గంటల్లో ఒక మోస్తారు వర్షాలతోపాటు ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే ఆవకాశం ఉందని తెలిపింది.

## దేశానికి రైతులు వెన్నుముక

- నాగలి పట్టి పొలం దున్నిన హెూంమంత్రి వంగలపూడి అనిత అనిత!
- ప్రభుత్వం వ్యవసాయానికి, రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది



మన గళం, అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. అయితే ఇవాళ ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెూం మంత్రి అని భూమి పూజ చేసి.. కాడెడ్లతో నాగలి పట్టుకొని పొలం దున్నారు. ఈ సందర్భంగా రైతులందరికీ హెూంమంత్రి అనిత ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి రైతులు వెన్నుముక వంటి వారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వ్యవసాయానికి, రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది చెప్పుకొచ్చారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయానికి ఉపయోగపడే ఆధునీకరణ పరికరాలను కూడా తమ ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని

2లో..




## పొదిలిలో వైఎస్ జగన్‌కు నిరసన సెగ

మన గళం, ప్రకాశం జిల్లా: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం నాడు ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనకు వెళ్లారు. పొగాకు వేలం కేంద్రం వద్ద రైతులను పరామర్శించి వారితో మాట్లాడేందుకు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జగన్‌కు నిరసన సెగ తగిలింది. సాక్షి టీవీలో అమరావతి

2లో..

# యువకుడిది తప్పే.. అధికారుల చర్యను ఖండించిన భారత్

మొదటి పేజీ తరువాయి

స్పందించింది. సదరు యువకుడు నిబంధనలకు విరుద్ధంగా, సరైన వీసా లేకుండా అక్రమంగా అమెరికా వెళ్ళాడని, అతని ప్రవర్తన కూడా సరిగా లేదని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. విదేశాంగ శాఖ వర్గాల కథనం ప్రకారం, హర్యానాకు చెందిన ఈ యువకుడి ప్రవర్తన ప్రయాణ సమయంలో ఆమోదయోగ్యంగా లేదని తెలిసింది. “ఆ యువకుడు తప్పు చేశాడు. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోకి ప్రవేశించాడు. అతని ఆరోగ్యం కుదుటపడిన తర్వాత, అతడిని తిరిగి భారతదేశానికి పంపించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ విషయమై అమెరికా అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం” అని ఎంఈఏ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, యువకుడు అక్రమంగా ప్రవేశించి ఉండవచ్చని అంగీకరిస్తూనే, భద్రతా సిబ్బంది అతనిపై వ్యవహరించిన తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యువకుడిని నేలపై పడేసి, చేతులను వెనక్కి విరిచి కట్టేసిన దృశ్యాలు తీవ్ర ఆందోళన కలిగించాయి. ఇటువంటి చర్యలు ఆమోదయోగ్యం కావని భారత్ స్పష్టం చేసింది. అక్రమ వలసదారుల విషయంలో అమెరికా కఠినంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. గతంలో ట్రంప్ పరిపాలన నుంచి ఈ వైఖరి మరింత కఠినతరమైంది. అనేక మంది అక్రమ వలసదారులను, వారిలో భారతీయులతో సహా, పలువురిని స్వదేశాలకు తిప్పి పంపించారు. ఈ నేపథ్యంలో, పౌరులు సరైన పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లవద్దని భారత ప్రభుత్వం పదేపదే హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంది. అయినప్పటికీ, కొందరు అక్రమ మార్గాలను ఆశ్రయిస్తూనే ఉన్నారు.

# 11 మంది చావుకు ఆర్సీబీనే కారణం.. కోర్టులో షాకింగ్ ట్విస్ట్!

నిర్వహించడం ఏంటంటూ చాలా మంది ఎక్స్‌పర్ట్స్, నెటిజన్స్ ఆ ఫ్రాంచైజీని ఏకిపారేస్తున్నారు. ఈ ఉదంతంపై కర్ణాటక హైకోర్టులో విచారణ సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం సీరియస్ అయింది. విక్టరీ పరేడ్ సమయంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారని.. ఈ చావులకు ముమ్మాటికీ ఆర్సీబీదే బాధ్యత అని రాష్ట్ర సర్కారు తరఫున వాదించిన అడ్వకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి అన్నారు.

– మొత్తం ప్రపంచాన్ని పిలిచారు..

బెంగళూరు తొక్కిసలాట ఘటనకు పూర్తి బాధ్యత ఆర్సీబీ, భారత క్రికెట్ బోర్డులదేనని అడ్వకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి ఆరోపించారు. చిన్నస్వామి స్టేడియం గేట్ల నిర్వహణ, ఈవెంట్‌కు సంబంధించిన టికెట్ల మేనేజ్‌మెంట్ విషయంలో ఆర్సీబీ–బీసీసీఐ మధ్య ఒప్పందం ఉందన్నారు. విక్టరీ పరేడ్‌కు అభిమానులు భారీగా తరలిరావాలని సోషల్ మీడియాతో పాటు పలు మాధ్యమాల్లో ఆర్సీబీ విపరీతంగా ప్రచారం చేసిందన్నారు శశికిరణ్. మొత్తం ప్రపంచం స్టేడియానికి రావాలి అన్నట్లుగా వాళ్లు వ్యవహరించారని ఆయన చెప్పారు.

# మోదీ కేబినెట్ కీలక నిర్ణయం

పెంచుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

మొదటి ప్రాజెక్ట్ జార్ఖండ్‌లోని కోడెర్మా మరియు బర్కకానా మధ్య 133 కి.మీ పొడవైన రైల్వే లైన్ డబ్లింగ్‌కు సంబంధించినది. ఈ విభాగం రాష్ట్రంలోని ప్రధాన బొగ్గు ఉత్పత్తి ప్రాంతాల గుండా వెళుతుంది. పాట్నా–రాంచీ మధ్య అతి తక్కువ, అత్యంత సమర్థవంతమైన రైలు కనెక్టివిటీని అందిస్తుంది. ఈ మార్గం గూడ్స్–ప్యాసింజర్ రైళ్లకు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. కర్ణాటకలోని బళ్లారి–చిక్‌జాజూర్ రైల్వే డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ళ్లారి–చిక్‌జాజూర్ మధ్య 185 కి.మీ పొడవైన రైల్వే సెక్షన్‌ను రెట్టింపు చేయడం రెండవ ప్రాజెక్టు అని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ రైల్వే లైన్ కర్ణాటకలోని బళ్లారి–చిత్రదుర్గ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుండా వెళుతుంది. ఈ ప్రాంతాలు ఖనిజ వనరులతో సమృద్ధిగా ఉన్నాయి. దీని కారణంగా ఈ మార్గం పారిశ్రామిక దృక్కోణం నుండి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో 19 స్టేషన్లు, 29 పెద్ద వంతెనలు మరియు 230 చిన్న వంతెనలు ఉంటాయి. 470 గ్రామాలు, 13 లక్షల మంది ప్రజలు కనెక్టివిటీని పొందుతారు.

ఈ రెండు ప్రాజెక్టులు భారత రైల్వేల కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మల్టీ–ట్రాకింగ్ ప్రతిపాదనలు రైల్వే నెట్‌వర్క్‌లో రద్దీని తగ్గించడమే కాకుండా, సేవా విశ్వసనీయత, సమయపాలనను మెరుగుపరుస్తాయని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ అభివృద్ధి, స్వావలంబనను ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూ ఇండియా దార్శనికతకు అనుగుణంగా ఉన్నాయన్నారు.

# దేశానికి రైతులు వెన్నుముక




తెలిపారు. ఏపీ ప్రభుత్వం డ్రోన్లు ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేసేలా ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగానే రైతులకు 80 శాతం రాయితీపై డ్రోన్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండి.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్టు ఆమె తెలిపారు.

# చదువుకునే పిల్లలందరికీ ‘తల్లికి వందనం

మొదటి పేజీ తరువాయి

విడుదలకానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం పథకం అమలు కానుంది. అడ్మిషన్లు పూర్తి అయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమకానున్నాయి. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ ఈరోజు అర్ధరాత్రికి ప్రభుత్వం జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం–2 పథకాలను ప్రభుత్వం అమలు చేసిన విషయం తెలిసిందే. ఇక తల్లికి వందనం నిధుల విడుదల చేయాలన్న నిర్ణయంతో ఇచ్చిన మాటను నిలుపుకుంది కూటమి సర్కార్.

విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో మహిళా మణులకు కానుకగా తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. సూపర్ సిక్స్‌లో ముఖ్యమైన హామీ అమలు చేస్తూ సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చాలా సంతోషమన్నారు. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ ‘తల్లికి వందనం’ పథకం అందుతుందని తెలిపారు. 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు ప్రభుత్వం జమ చేయనుందన్నారు. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం ఇస్తామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్,



మెగా డీఎస్సీ, దీపం–2 పథకాలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం.. తల్లికి వందనం అమలుతో ముఖ్యమైన మరో హామీ నెరవేర్చిందంటూ మంత్రి లోకేష్ వెల్లడించారు.

# బిజెపికి ఎదురు నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

స్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా,జనసేన పార్టీలకు బిజెపితో అక్రమంగా,సక్రమంగా పొత్తు పెట్టుకున్నాయని ఆమె విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలు చూస్తుంటే ఒక్క కాంగ్రెస్ పార్టీయే బిజెపిని ధీటుగా ఎదుర్కోగల స్థితిలో ముందుకు వెళ్తుందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో సీఎం గా ఉన్న వై.ఎస్.జగన్ సైతం ప్రధాని మోదీకి దత్తపుత్రుడిగా మారి, మోదీకి మోకరిల్లారన్నారు. అదాని, అంబానీలో సేవలో ఆయన తరించారన్నారు. దివంగత మహా నేత డాక్టర్ వైఎస్సార్ కుమారుడై ఉండి కూడా జగన్ అలా వ్యవహరించారన్నారు. తాజాగా కూటమి ప్రభుత సీఎం చంద్రబాబు కూడా అదే బాటలో పయనిస్తున్నారన్నారు. ప్రజల కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్ అని ఆమె స్పష్టం చేశారు. అనంతరం కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలకు రానున్న నాలుగేళ్ల కాలంలో పార్టీ బలోపేతానికి, పటిష్టతకు ఏ విధంగా ముందుకు సాగాలనే దిశగా దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి.లక్ష్మీ నరసింహ, కర్నూలు



నగరాధ్యక్షుడు షేక్ జిలానీ.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదిలిలో వైఎస్ జగన్‌కు నిరసన సెగ

మహిళలను కించపరుస్తూ డిబేట్ నిర్వహించడంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదిలిలో అడుగడుగునా నల్ల బెలూన్లు, ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు జగన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై వైసీపీ మూకలు రాళ్లు, చెప్పులు విసిరారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. కాగా, బుధవారం ఉదయం తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన జగన్ 11 గంటలకు పొదిలి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా పొగాకు బోర్డు కార్యాలయానికి వెళ్లారు. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి మహిళల పట్ల నీచంగా మాట్లాడిన సాక్షి ఛానల్, పేపర్‌ను మూసివేయించాలంటూ బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ మహిళలు నల్లబెలూన్లతో భారీ నిరసన ర్యాలీ చేశారు. అనంతరం కందులాపురం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. టీడీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తోట మహాలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు కొత్తపల్లి జ్యోతి మాట్లాడుతూ సాక్షి ఛానల్ రిపోర్టర్ కొమ్మినేని, జర్నలిస్టు కృష్ణంరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయండి

మన గళంనంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని పటిష్టంగా అమలు పరుస్తూ మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ నెంబర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తికి పటిష్ట చర్యలు తీసుకుంటూ మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పథకం ఫలితంగా చేపపిల్లల ఉత్పత్తిని స్థానికంగా పెంచటం ద్వారా రైతులు, మత్స్యకారులకు ప్రత్యక్ష లాభం చేకూరుతుందని తద్వారా గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్థితి మెరుగుపడి సర్వాంధ్ర ప్రగతికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ పథకం కింద నమోదైన 224 మంది లబ్ధిదారులలో ఇప్పటివరకు 129 యూనిట్లు భౌతికంగా స్థాపించబడ్డాయి. మిగిలిన 95 యూనిట్లను కూడా త్వరితగతిన అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన మేరకు రాష్ట్రంలోని చేపల ఉత్పత్తిని 15% నుండి 30% వరకు



పెంచే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా, చేపపిల్లల కొరతను దృష్టిలో ఉంచుకొని నంద్యాల ప్రభుత్వ మత్స్య క్షేత్రాన్నిఆర్.ఐ.డి.ఎఫ్ పథకం క్రింద అభివృద్ధి చేయాలని, అలాగే 7.5 ఎకరాల తంగడంచ మత్స్య క్షేత్రాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, వెలుగోడు రిజర్వాయర్ ప్రాంతంలో 15 ఎకరాలలో నూతనంగా చేపపిల్లల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, జిల్లాలో చేపపిల్లల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో క్యాప్టివ్ సీడ్ నర్సరీలు ఏర్పాటు చేసి, మత్స్య సంఘాలు మరియు లాభసాటి సమూహాల ద్వారా స్వయం పెంపకం ద్వారా లబ్ధిదారులు స్వావలంబన సాధించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య సంపద అధికారి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

గురువారం 12 - 06 - 2025

మా కలం.. మీ గళం.. మన గళం దిన పత్రిక

# రాజీవ్ గృహకల్ప వాసుల సమస్యలు పరిష్కరించండి

మన గళం,కర్నూలు రూరల్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూలు నగరంలో ఉన్న రాజు గృహకల్ప శాఖ మహాసభ ఘనంగా నిర్వహించారు ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటిప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ప్రజలు ధనవంతులయ్యారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఆదానీ,అంబానీలు ధనవంతులైనంత మాత్రాన దేశం అభివృద్ధి చెందినట్లు కాదని, ప్రధాని నరేంద్ర మోడీ అనుసరించే విధానాల వల్ల పేదలు ఎప్పటికీ ధనవంతులు కాలేరని, మనిషికి 5 కిలోల బియ్యం ఇచ్చి వీటితో సరిపెట్టుకోండి అని చెబుతున్నటువంటి నరేంద్ర మోడీకి వారి కష్టాలు తెలియట్లేదని ఆయన దుయ్యబట్టారు.అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనం తీసుకొని వచ్చి దేశంలో ఉన్నటువంటి ప్రజల అకౌంట్లో 15 లక్షలు వేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా ఎవరి అకౌంట్లో సిల్లీ గవ్వ వేయలేదన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదని, దేశం లో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలని ప్రైవేట్ సంస్థలుగా మార్చి,అమ్ముతున్నాడని,ప్రజా ఉద్యమాలు చేస్తే వారి మీద కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తూన్నారని ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నాయకులు కూడా చంద్రబాబు నాయుడు కానీ జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ మోడీకి వభజన చేస్తున్నారని, కానీ ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయారని అన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ మోడీ జిందాబాద్ అంటున్నారు తప్ప చేసింది ఏమీ లేదని కనీసం ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినాక చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ ల పేరు తోటి హామీలు ఇచ్చారు కానీ హామీలు,హామీలుగానే మిగిలాయని, ఇది చాలా దుర్మార్గమైనటువంటి ప్రభుత్వమని కూటమి ప్రభుత్వం కోతల ప్రభుత్వం మాత్రమేఅని, ప్రజల ప్రభుత్వం కాదని కూతలు, కోతలు తప్ప ఇంకేమీ లేవని ఆయన దుయ్యబట్టారు.అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలం ఇస్తామన్నటువంటి చంద్రబాబు నాయుడు




ఇప్పటివరకు వాటిని ఏమాత్రం ఇవ్వలేదన్నారు. గ్యాస్ సిలిండర్లు, నిత్యవసర వస్తువుల ధరలు అన్ని పెంచుతున్నారు తప్ప ఏ మాత్రం తగ్గడం లేదని ఇది చాలా సిగ్గుచేటు అయినటువంటి విషయమని ఆయన అన్నారు.అదేవిధంగా కర్నూలు నగరంలో ఉన్నటువంటి రాజీవ్ గృహకల్ప సంబంధించి మంత్రులని కలిసినప్పటికీ ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు అయినటువంటి విషయమని తక్షణమే రాజీవ్ గృహకల్పలో మౌలిక వస్తువులు కల్పించి వారికి పక్కా ప్రణాళికగా సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాజీవ్ గృహకల్ప ప్రజల్ని కలుపుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందుర ఆందోళన నిర్వహిస్తామని ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇళ్ళ ముందర ధర్నాల నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి.గోవిందు ,సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు ,నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, సోమన్న, నగర నాయకురాలు రభీయ ప్రజానాట్యమండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ మహాసభల్లో రాజీవ్ గృహకల్ప నూతన శాఖను ఎన్నుకోవడం జరిగింది. శాఖ కార్యదర్శిగా:- ఆంజనేయులు సహాయ కార్యదర్శులుగా: - మహమ్మద్ షాకిర్లను శాఖ సమితి సభ్యులుగా ఎన్ పద్మావతి ,అచ్చమ్మ లక్ష్మి ,రేవతి మరి కొంతమందిని ఎన్నిక చేయడం జరిగిందని సిపిఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శి శ్రీనివాస రావు తెలిపారు.

# ఘనంగా ఒలంపిక్ డే రన్ సెలబ్రేషన్స్-2025 లోగో ఆవిష్కరణ




మన గళం, కర్నూలు నరసింహారెడ్డి నగర్ : ఒలంపిక్ డే రన్ సెలబ్రేషన్స్-2025 లోగో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం నగరంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని నరసింహారెడ్డి నగర్ లో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ లో ఉన్న ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్ పర్సన్ నగరూరు శమంతకమణి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు లోగోను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఒలంపిక్ డే రన్ కార్యక్రమం ఈ నెల 23న నగరంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. నగరంలోని 5 ప్రధాన కూడళ్ల నుంచి ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం రాజవిహార్ కూడలిని చేరుకుని అటు నుంచి స్టేడియం దాకా కొనసాగుతుందన్నారు. ఆ ముగింపు కార్యక్రమంలో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనపరచిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా హాజరై, పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం ప్రతినిధులు శ్రీనివాసులు,సునీల్,అవినాష్ శెట్టి, శివ,తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా పకడ్బందీ చర్యలు

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగరపాలక సంస్థలో పనిచేసే నాన్-పబ్లిక్ హెల్త్ వర్కర్లు వేతనాల పెంపు విషయమై, విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్ళిన నేపథ్యంలో, నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాగునీటి సరఫరా విభాగం సిబ్బంది ఈ నెల 10వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్ళారని, అయినప్పటికీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే పైప్‌లైన్ జంక్షన్ల వద్ద వాల్ తిప్పితే ఏయే ప్రాంతానికి నీళ్ళు వెళ్తాయో అనేది ప్రత్యామ్నాయ సిబ్బందికి సరైన అవగాహన లేక కాస్తా ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. సాధ్యమైనంత మెరుగ్గా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు నగరపాలకకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

# సెక్యూరిటీ గార్డ్స్ కు కనీస వేతనాలు అమలు చేయాలి




- సిఐటియు నేతల డిమాండ్

మన గళం,కర్నూలు కొత్తబస్టాండ్ : ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు డిమాండ్ చేశారు సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు కృష్ణ అధ్యక్షతన సెక్యూరిటీ గార్డ్స్ సమావేశం కార్మిక కర్షక భవన్ నందు జరిగినది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు ఆటో వర్కర్స్ యూనియన్ న్యూ సిటీ కమిటీ కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూసెక్యూరిటీ గార్డ్స్ చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు నెల రోజులు నిద్రాహారాలు మాని డ్యూటీ చేసిననా టైం కి జీతాలు చెల్లించడం లేదని అన్నారు సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు మొదటి వారంలోనే జీతం చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు ఉద్యోగ భద్రత లేదని సెక్యూరిటీ గార్డ్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో యూనియన్ నాయకులు చాంద్ బాషా కుమార్ లింగన్న బాలు సునీత మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఓపి విభాగాల అకస్మిక తనిఖీలు

మన గళం,కర్నూలు వైద్యం : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఉన్న పలు ఓ.పీ.విభాగాల్లో బుధవారం అకస్మిక తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పలు ఓపి విభాగాలైన మెడికల్, డెంటల్, ఈఎన్టీ, జనరల్ సర్జరీ, మరియు ఎమర్జెన్సీ విభాగాలకు సర్ప్రైజ్ విజిట్ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు రిజిస్టర్ మరియు ఈ హాస్పిటల్ మాడ్యూల్ డేటా ఎంట్రీ, వైద్యులు సమయపాలన పై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి వైద్యులు సమయపాలన పాటించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ఓపిలకు వచ్చే పేషెంట్లు రిజిస్టర్ ను పరిశీలించి ఈ హాస్పిటల్ లో పేషెంట్లు సంబంధించిన %వ% మాడ్యూల్ ఎంట్రీ అయ్యేటట్లు చూసుకొని ఏది మిస్ కాకుండా పక్కడ్బందీగా అమలు అయ్యేటట్టు చూసుకోవాలని హెచ్.ఓ.డి.లను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ విభాగానికి సర్ప్రైజ్ విజిట్ చేసి ఈ హాస్పిటల్ మాడ్యూల్ లో ఒపి మరియు ఐపి ఎంట్రీ అయ్యేటట్లు చూసుకోవాలి అని అన్నారు. అనంతరం క్యాజువాలిటీకి వచ్చే పేషెంట్లకు



మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలోనీ అన్ని విభాగాలలో ఈ హాస్పిటల్ ఓపి మరియు ఐ పి కి సంబంధించిన ఈ మడ్యూల్ ఎంట్రీస్ కంపల్సరీ అయ్యేటట్టు చూసుకోవాలి అని హెచ్వోడీలకు ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వరరావు, జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి, డా.రాజశేఖర్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం గో సంరక్షణకు భారీ విరాళం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (10.06.2025) దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి 2 .విరాళం రూ 1,00,000/-జి. లక్ష్మారెడ్డి, హైదరాబాద్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు డి. నాగేశ్వరరావు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.




# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెను పరిష్కరించాలి

-న్యాయమైన కోర్కెలను తక్షణమే తీర్చాలి

-ఆవాజ్ కమిటి నేతల డిమాండ్

మన గళం,కర్నూలు పాతబస్తీ : కర్నూలు నగరంలోని నగర పాలక సంస్థ ముందు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు ,అలాగే పార్కు క్లినిక్ , వీధి దీపాలు, మంచినీళ్ల సప్లై చేసే కార్మికుల న్యాయమైన కోర్కెలను తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కరించాలని ఆవాజ్ కమిటీ నగర అధ్యక్ష కార్యదర్శులు పి ఇక్బాల్ హుస్సేన్, ఎస్ ఎం డి షరీఫ్ లు డిమాండ్ చేశారు. వారు చేస్తున్న సమ్మెకు ఆవాజ్ కమిటీ సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలియజేస్తుందని వారు వివరించారు మీరు చేసే శాంతియూత ఆందోళన, పోరాటాలకు , అవాజ్ కమిటి మీ వెంట ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తక్షణమే దిగివచ్చి కార్మికులు, అధికారుల మధ్య ఆరోగ్యకరమైన చర్చ జరపి కార్మికుల న్యాయమైన సమస్యలను, కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నగర నాయకులు ఇలియాస్, రీయాజ్, మహబూబ్ భాష, అంజద్ బాషా, ఖలీల్ అహ్మద్, సల్కాపురం శశ వలి తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జి పనులకు భూమి పూజ



మన గళం,ఉల్చాల : కోడుమూరు నియోజకవర్గం, కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో బ్రిడ్జి పనులకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఇందులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేడీసీసీబీ చేర్మెన్ డి విష్ణువర్ధన్ , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. బుధవారం ఈ సందర్భంగా నేత విష్ణువర్ధన్ రెడ్డి మాట్టాడుతూ ఉల్చాల గ్రామం నుండి కర్నూలుకుపోయేదారిలో బ్రిడ్జి తెగిపోయిన విషయం స్థానిక ఉల్చాల గ్రామస్తుల ద్వార తెలుసుకుని, అప్పుడు వెంటనే ప్రత్యామ్నాయం గా తాను ఎమ్మెల్యే దస్తగిరి తో కలిసి,చొరవతీసుకుని, పైపులు, గ్రావెల్ వేయించడం జరిగిందన్నారు. ఇప్పుడు రెండు కోట్ల రూపాయలతో బ్రిడ్జి శాంక్షన్ చేయించి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ గతంలో కూడా ఉల్చాల నుండి కర్నూలుకు బిటి రోడ్డు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విష్ణువర్ధన్ రెడ్డి వేయించడం జరిగిందన్నారు. ఇవే కాకా దివంగత యువ నాయకుడు రాజవర్ధన్ రెడ్డి ఎంపీపీ గా ఉన్న సమయంలో ఉల్చాల గ్రామంలో సి సి రోడ్లు,డ్రైనేజీ సమస్య లేకుండా గ్రామాన్ని చాలా అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు ఈ కార్యక్రమం లొ ఎంపీటీసీ సభ్యులు, గ్రామ నాయకులు మండల నాయకులు, అధికారులు సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం





మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 11.06.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## 78 మందికి స్పోజ్ పింఛన్లు మంజూరు.

మన గళం అవుకు : నంద్యాల జిల్లా బనగానపల్లి నియోజవర్గం అవుకు మండలంలో 78 మందికి స్పోజ్ పింఛన్లు మంజూరు చేసినట్లు ఎంపీడీవో వెంగన్న బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుకు మండలంలోని అన్నవరం గ్రామంలో 2 , చనుగొండ్ల 2, చెన్నంపల్లి 5, చెర్లోపల్లె 3, గుండ్ల సింగవరం 7, కొండమనాయన పల్లి 5, కునుకుంట్ల 2, మంగంపేట 1, మెట్టుపల్లె 6, అవుకు..1 లో 9 ,అవుకు.2 లో 7 ,అవుకు..3 లో 2 , రామాపురం .1లో 7,రామపురం.2 లో 8, సంఘ పట్టణం 3, సింగన పల్లె 3, సుంకేసుల 5 ,ఉప్పలపాడు 1 మొత్తం గా 78 మంది కి 3,12,000 రూపాయలు అందించినట్లు తెలిపారు.

## 20న జరిగే ఆటో యూనియన్ న్యూ సిటీ నగర మహాసభలను జయప్రదం చేయండి

– సిఐటీయూ నేతలు



మన గళం,కర్నూలు కొత్తబస్టాండ్ : ఆటో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఆటో కార్మికులకు అండగా ఉన్న ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు న్యూ సిటీ నగర మహాసభలు ఈనెల 20వ తేదీన కార్మిక కర్షక భవన్ సిఐటియు కార్యాలయంలో జరుగుతున్నాయని ఆటో కార్మికుల పెద్ద సంఖ్యలో ఈ మహాసభలకు హాజరు కావాలని సిఐటియు న్యూ సిటీ అధ్యక్షులు ఆర్ నరసింహులు ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్. ఆటో ఇది న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి రాధాకృష్ణ ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం కార్మిక, కర్షక భవన్ కొత్త బస్టాండ్ ఆవరణలో గల సిఐటియు కార్యాలయం నందు న్యూ సిటీ ఆటో కార్మిక సంఘం సమావేశం ఆ సంఘం అధ్యక్షులు ఎస్ హుస్సేన్ వలి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి హాజరై సమావేశ%శీ%లో పాల్గొన్న వారి ఉద్దేశించి సిఐటియు న్యూ సిటీ నగర అధ్యక్షులు ఆర్ నరసింహులు ఆటో యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఆటో యూనియన్ న్యూ సిటీ సిఐటియు ప్రధాన కార్యదర్శి బి రాధాకృష్ణ మాట్లాడుతూ. నగరంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆటో వృత్తిని ఎంచుకొని వేలాదిమంది ఆటో డ్రైవర్లు వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని అలాంటి వారిని పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని వారికి ఎలాంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా వివిధ జీవోల రూపంలో వేధింపులకు గురి చేస్తున్నాయని ప్రభుత్వ ఆటో కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు చేసే సంఘం సిఐటియు అని జీవో నెంబర్ 21 పోలీసు ఆర్టిఏ దాడిలకు వ్యతిరేకంగా ఆటో కార్మికుల కు అండగా నిరంతరం పోరాటం నిర్వహిస్తూ ఉన్నదని అలాంటి సంఘ మహాసభలు ఈనెల 20న కార్మిక కర్షకు భవన్ సిఐటియు కార్యాలయంలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు అధిక సంఖ్యలో ఆటో కార్మికులు హాజరై మహాసభలు జయప్రదం చేయాలని వారు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ న్యూ సిటీ నాయకులు. ఎస్ మాలిక్ భాష, నబి,మల్లీ, షంషేర్,నాగరాజు, శ్రీను,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




మన గళం,కర్నూలు : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పదకొండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు పిలుపునిచ్చారు బుధవారం మహాసభకు సంబంధించిన పోస్టర్ను విద్యుత్ కార్యాలయం ఆవరణంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పి నాగరాజు జిల్లా కార్యదర్శి భీమేష్ తో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ల వల్ల ఉద్యోగులు కార్మికులు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని చేసుకొరారు మహాసభలో విద్యుత్ రంగంపై జరుగుతున్న దాడిని చర్చించి రాబోవు కాలంలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు వారు తెలియజేశారు గుంటూరులో ఈనెల 14 15 తేదీల్లో జరుగుతున్న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో కార్మికుల ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు రామాంజనేయులు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భీమేష్ , నాయకులు శివకుమార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (11.06.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## లక్షకుంకుమార్చన



మనగళం శ్రీశైలం : ఈ రోజు (10.06.2025) ఉదయానికి పౌర్ణమి ఘడియలు రావడం తో శ్రీ అమ్మవారికి లక్షకుంకుమార్చన జరిపించబడుతోంది. ఈ లక్షకుంకుమార్చనలో భక్తులు పరోక్షసేవగా పాల్గొనే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 18 మంది భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చనను జరిపించుకుంటున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ పూజలను నిర్వహించు కుంటున్నారు. కాగా లక్షకుంకుమార్చనలో ముందుగా పూజాసంకల్పం పఠించబడుతుంది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహా గణపతి పూజను నిర్వహించడం జరుగుతుంది. అనంతరం లక్షకుంకు మార్చన జరిపించబడుతుంది. కాగా మంగళకరమైన ద్రవ్యాల లో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్చించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కొంటున్నారు. ఈ లక్షకుంకుమార్చన జరిపించుకోవడం వలన కష్టాలు తొలగిపోతాయని, సర్వశుభాలు కలుగుతాయని, అభీష్టాలు సిద్ధిస్తాయని, సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని, సంసారం వృద్ధిలోకి వస్తుందని, సంతాన సౌఖ్యం కలుగుతుందని, పూర్వ జన్మదోషాలు తొలగిపోతాయని చెప్పబడుతోంది. కాగా శ్రీ శైలక్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకు నేందుకు వీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవను నిర్వహిస్తోంది. ఈ పరోక్షసేవకు భక్తులు ఆన్లైన్ ద్వారా రూ. 1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు

- కర్నూలు జిల్లాలో వివిధ శాఖల ద్వారా 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు
- రూ.80 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం
- పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం
- జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

మన గళం,కల్లూరు : అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. బుధవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రూ.678.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, రూ. 141 లక్షల రూపాయల వ్యయంతో కర్నూలు – అనుగొండ రోడ్డు నుండి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డు, రూ. 2250.00 లక్షలు అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా వెడల్పు చేసి నిర్మించిన నన్నూరు – చిన్నటేకూరు – కె.నాగలాపురం – గూడూరు – సి. బెలగళ్ – ఎమ్మిగనూరు రోడ్ ప్రారంభం, రూ.40 లక్షల రూపాయల వ్యయంతో ఎన్ హెచ్ 40 నుండి నన్నూరు ఎస్సీ కాలనీ చర్చి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పునర్నిర్మాణం పనులకు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత , జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా యావత్తు భారతదేశానికి ఒక స్ఫూర్తిదాయకంగా తడకనపల్లి గ్రామం నిలిచిందన్నారు. అని అటువంటి గ్రామంలో ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.. ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖల ద్వారా 10 నెలల కాలంలోనే 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు చేశామన్నారు.. ఇందులో కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా 9 వేల 718 ఎకరాలు సేకరించి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. %వీ/రా% జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ 413.19 ఎకరాల్లో రూ.2938 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు.. అలాగే 300 ఎకరాలలో డ్రోన్ కార్పొరేషన్, 1002.36 ఎకరాలలో పీపుల్ టెక్ కంపెనీ ద్వారా సెమీ కండక్టర్, బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రూ.320 కోట్లతో జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతోందన్నారు.. రూ. 11 కోట్లతో టమాటో ప్రాసెసింగ్ యూనిట్ 77 ఎకరాల్లో ఎమ్మిగనూరు లో మెగా టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు రూ.428 కోట్ల రూపాయలతో నీటి సరఫరా కోసం పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు.. గ్రీన్ కో కంపెనీ ద్వారా 1680 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానుందన్నారు. 10 నెలల కాలంలోనే 7 వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యం కాగా, ప 5 వేల 653 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. హంద్రీ నీవా ప్రాజెక్టు కు బడ్జెట్ లో రూ.3 800 కోట్లు రూపాయలు కేటాయింపు చేశామంటే, రాయలసీమకు అందులోనూ కర్నూలు జిల్లాకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇందుకు నిదర్శనం అన్నారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఒక జీవనాడి లాంటిదన్నారు.. అటువంటి హంద్రీనీవాకు గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు.. మోటర్లకు సంబంధించినటువంటి కరెంట్ బిల్లులు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు.. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్యాల దగ్గర నుండి చిట్ట చివరి ప్రాంతం వరకు కూడా పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయన్నారు.. అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు కూడా చేపడుతున్నామన్నారు.. ఆస్తి హక్కు కల్పించి మహిళల అభివృద్ధికి ఎన్టీఆర్ కృషి చేశారని, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక సాధికారతకు నాంది పలికారన్నారు..మహిళల కోసం గతంలో దీపం పథకం గ్యాస్ కనెక్షన్లు ఇప్పించాలని, ఇపుడు దీపం 2 పథకం ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తున్నారన్నారు...విద్య, ఉద్యోగ విషయాల్లో కూడా ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు.. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి నెల మొదటి తేదీన వివిధ రకాలైన పెన్షన్ లను రూ.4 వేలు, రూ.6 వేలు, రూ. 10 వేలు, రూ.15 వేల పెన్షన్ లను లబ్ధిదారుల గడప వద్దకే వెళ్ళి అందజేయడం జరుగుతోందన్నారు . అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు.. డీఎస్సీ ద్వారా 16 వేల పోస్టులను భర్తీ చేస్తుంటే అందులో 30 శాతం పోస్టు కర్నూలు జిల్లాలోనే భర్తీ అవుతున్నాయన్నారు.. గుంతలు లేని రోడ్ల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం, సంక్షేమ కార్యక్రమాల అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, 80 వేల కోట్ల రూపాయలతో పోలవరం బనకచర్ల నిర్మాణం చేయడం జరుగుతోందని, పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని మంత్రి తెలిపారు. తల్లికి వందనం కార్యక్రమం కింద ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి కూడా ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున ఈ జూన్ నెలలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి మీ అకౌంట్ ఖాతాలో జమ చేయనున్నామన్నారు.. అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు రైతు సాయం కూడా ఈ నెలలోనే ప్రారంభిస్తామన్నారు. పాణ్యం శాసనసభ్యులు, సర్పంచ్ చెప్పిన సమస్యలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు..

## పెద్దమ్మ తల్లి దేవరలో నేత కాటసాని



మన గళం,బనగానపల్లె : యాగంటి పల్లె గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమంలో వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. నంద్యాల జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గం : యాగంటి పల్లె గ్రామంలో జరుగుతున్న "శ్రీ పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవం"లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ,వారి ఆతిథ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పల్లకీ ఉత్సవం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (10.06.2025) ఉదయానికి పౌర్ణమి ఘడియలు రావడంతో శ్రీ స్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.



## రైతులు మెరుగైన దిగుబడిపై దృష్టి సారించాలి



- రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మన గళం, నంద్యాల : రైతులు మెరుగైన దిగుబడిని సాధించడానికి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆదాయాన్ని తగ్గించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణంలోని వ్యవసాయ పరశోధన కేంద్ర ప్రాంగణంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఇస్తున్న సూచనలు, సలహాలు పాటిస్తూ మెరుగైన దిగుబడి సాధిస్తూ పెట్టుబడిని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నీటి సదుపాయం, సారవంతమైన భూమి సంవృద్ధిగా ఉందన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందని, భూమి సారవంతంగా ఉంటేనే పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగి రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు బాగుంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి పరంగా ముందుకు వెళ్తుందన్నారు. రైతులకు అవసరమైన తోడ్పాటు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులు పంట పొలాలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంట వేస్తూ ఉండాలన్నారు. చిరుధాన్యా పంటలైన కొర్రలు, రాగులు, సోయాబీన్ తదితర పంటలు వేసేలా రైతులను ప్రోత్సాహించాలన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంపై కూడా పెద్ద ఎత్తున దృష్టి సారించాలని జిల్లాలో పురుగుల మందులు, నీటిని అవసరానికి మించి వినియోగిస్తున్నారని వాటిని తగ్గించే దిశగా అవగాహన కల్పించాలన్నారు. రైతు కుటుంబాలు కూడా ఆనందంగా, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేయాలని సిపిఐ డిమాండ్




మన గళం డోన్ పట్టణంలోని స్థానికనక్కి రామన్న భవనంలో విలేకరుల సమావేశంలో సిపిఐ డోన్ మండల కార్యదర్శి నారాయణ పట్టణ కార్యదర్శి మె టా రాముడు పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతన్నలు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు ఇప్పటికే సీజన్ ప్రారంభం కావడంతో దుక్కులు దున్నడంఎరువులు చెల్లడం తదితర సేద్యం పనుల్లో నిమగ్నమయ్యారు అనుకులిస్తే మరో 20 రోజుల్లో విత్తనాలు నాటి పనుల్లో పూర్తయ్యే అవకాశం ఉంది ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందుగానే ప్రకటించింది సాగు విస్తరణం మరింత పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులే అంచనా కూడా వేశారు రైతులకు ఏ కొరత లేకుండా ఎరువులతోపాటు విత్తనాల పంపిణీ కూడా తక్షణమే సకాలంలో రైతులకు సబ్సిడీ విత్తనాలు తక్షణమే అందజేయాలని దాదాపుగా 20 రోజుల్లో పంటలు వేసుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు అందుకోసమే ఏ రైతు కూడా కొరత లేకుండా సబ్సిడీ విత్తనాలు తక్షణమే మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వ అధికారులు రైతాంగానికి అనేక విధాలుగా సకాలంలో ఆదుకుంటాం విత్తనాలు ఎరువులు గోడౌన్ లో నిలువ ఉంచామని పత్రిక ప్రకటన కె పరిమితం కాకుండా రైతుకు సకాలంలో విత్తనాలు అందజేసి ఖరీఫ్ సీజన్లో వేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను కోరారు అదేవిధంగా రైతులకు ఎరువులకు వ్యవసాయ పెట్టుబడి కోసం బ్యాంకుల్లో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలుమంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## ఎర్ర బురుజులో మంచినీటి సమస్యను పరిష్కరించాలి



- సీపీఎం నేతల డిమాండ్

మన గళం,కర్నూలు పాతబస్తీ : కర్నూలు నగరంలోని 11వ వార్డు ఎర్రబురుజు ప్రాంతంలో గత రెండు రోజులుగా మంచి నీటి సరఫరా నిలిచిపోయిందని తక్షణమే మంచి నీటినీ సరఫరా చేయాలని సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్ డిమాండ్ చేశారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని వాటర్ వర్కర్స్ కార్యాలయం ముందు మాలిక్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర బురుజు ప్రాంతంలో ఇద్దరు చనిపోవడం జరిగిందని దహన సంస్కారాలకు మట్టి కార్యక్రమాలకు తదుపరి కార్యక్రమాలకు మీరు ఎంతో అవసరమని అటువంటి పరిస్థితుల్లో కార్మికులు స్ట్రైక్ లో ఉన్నారని వారి సమస్యను వారి యొక్క పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన అధికారుల పైన ఉందని తక్షణమే సమస్యను పరిష్కరించాలని నగరంలోని ప్రజలకు సరిపడా నీటి సరఫరా చేయాల్సిన బాధ్యత మీపై ఉందని ఆయన తెలియజేశారు తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సాంస్కృతిక కార్యక్రమాలు



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (10.06.2025) శ్రీ సిద్ధి విశ్వనాథ కూచిపూడి కళాక్షేత్రం, నెల్లూరు వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమము లో వినాయకకౌత్వం, మూషికవాహన, శివ పాదమం జీరనాదం, భోశంభో..శివశంభో, లింగాష్టకం, శివస్తుతి, దేవీస్తుతి తదితర గీతాలకు, అష్టకాలకు సుస్మిత, విన్మయ, జానకి, సంజనతదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతు న్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# 12 న నంద్యాల లో జరిగే షర్మిలమ్మ పర్యటన ను విజయవంతం చేయండి



మన గళం,నంద్యాల : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలమ్మ గారు ఈనెల 12వ తేదీన జిల్లా కార్యవర్గ సమావేశానికీ నంద్యాల పట్టణమునకు వస్తున్నారని,ఈ సమావేశాన్ని విజయ వంతం చేయాలని, డోన్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి బుధవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోతం గురించి, నంద్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చేందుకు ముఖ్య నాయకులు, కార్యకర్తలకు దిశ, నిర్దేశం చేయనుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక - కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్ధన్, జిల్లా స్పోక్స్ పర్సన్ ఎమ్ జయరాముడు,డోన్ పట్టణ అధ్యక్షులు వై. శేఖర్ యాదవ్,డోన్ మండల అధ్యక్షులు పఠాన్ మహబూబ్ హుస్సేన్, ప్యాపీలి మండల అధ్యక్షులు ఎస్ మహేంద్ర నాయుడు.డిసిసి ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్ డిసిసి కార్యదర్శి సి.నాగరాజ్,డిసిసి కార్యదర్శి మధు సుధన్ రెడ్డి,నాయకులు గిడ్డయ్య, పీరా, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు గంగపుత్రుల ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా జరిగిన శ్రీశ్రీశ్రీ గంగా భవాని మాత బోనాల ఉత్సవం





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని గూడూరు రహదారిలో స్థానికంగా ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగాభవాని మాత దేవాలయం నందు మూడు సంవత్సరములకు ఒకసారి ఏరువాక పున్నమి రోజు కోడుమూరు గంగపుత్రులంతా కలిసి బోనాలను సమర్పించే ఆనవాయితీని గుడి స్థాపించినప్పటి నుంచి గంగపుత్రులంతా ఈ పద్ధతిని ఆచరిస్తున్నారు ఇందులో భాగంగా బుధవారం ఏరువాక పున్నమి పర్వదినాన్ని పురస్కరించుకొని కోడుమూరులో గల శ్రీ శ్రీ గంగాభవాని దేవాలయానికి భక్తిశ్రద్ధలతో కోడుమూరులో నివాసముంటున్న గంగపుత్రులంతా తమ ఇంటి దగ్గర నుంచి బోనాలను అలంకరించుకొని పురవీధుల గుండా బాజా భజంత్రీలతో అమ్మవారి దేవాలయానికి వెళ్లి శ్రీశ్రీశ్రీ గంగాభవాని మాతకు బోనాలు సమర్పించి గంగపుత్రులంతా తమ కుటుంబాలతో కలిసి వచ్చి శ్రీ శ్రీ శ్రీ గంగా భవాని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. కోడుమూరు మండలంలో గల గ్రామాల రైతులు పశువులను, ట్రాక్టర్లను శుభ్రంగా కడిగి వాటిని అందంగా అలంకరించి పూజలు చేశారు సాయంత్రం పశువులను, ట్రాక్టర్లను గ్రామాల్లో ఊరేగించి దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు కోడుమూరు మండలంలో ప్రజలు రైతులు ఘనంగా ఈ ఏరువాక పున్నమి పండుగను కుటుంబ సభ్యులంతా కలిసిమెలిసి ఈ పండుగను వైభవంగా జరుపుకున్నారు

# ఉల్చాల గ్రామంలో బ్రిడ్జి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కేడీసీసీబీ చేర్మెన్ శ్రీ డి విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



మన గళం కర్నూలు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం కర్నూల్ మండలం ఉల్చాల గ్రామంలో బ్రిడ్జి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేడీసీసీబీ చేర్మెన్ శ్రీ డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్చాల గ్రామం నుండి కర్నూల్ కు పోయేదారిలో బ్రిడ్జి తెగిపోయిన విషయం స్థానిక ఉల్చాల గ్రామస్తుల ద్వార తెలుసుకుని అప్పుడు వెంటనే ప్రత్యామ్నాయం గా నేడు ఎమ్మెల్యే దస్తగిరి చొరవతీసుకుని పైపులు గ్రావెల్ వేయించడం జరిగింది ఇప్పుడు ప్రభుత్వాన్ని ఒప్పించి రెండు కోట్ల రూపాయలతో బ్రిడ్జి శాంక్షన్ చేయించారు ఇందులో భాగంగా ఈ రోజు భూమి పూజ చేయడం జరిగింది అని వారు తెలిపారు కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ గతంలో కూడా ఉల్చాల నుండి కర్నూల్ బిటి రోడ్డు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో డి విష్ణువర్ధన్ రెడ్డి వేయించడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఇవే కాకా స్వర్గీయ యువ నాయకుడు శ్రీ రాజవర్ధన్ రెడ్డి గారు ఎంపీపీ గా ఉన్న సమయంలో ఉల్చాల గ్రామంలో సి సి రోడ్లు మరియు డ్రైనేజీ సమస్య లేకుండా గ్రామాన్ని చాలా అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే గారు గుర్తు చేశారు ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సభ్యులు మరియు గ్రామ నాయకులు మండల నాయకులు మరియు అధికారులు సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# కోడుమూరు పట్టణంలో ఇంద్రజిత్తు గుప్తా నగర్ కాలనీలో సిపిఐ మహాసభ




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఇంద్రజిత్తు గుప్తా నగర్ కాలనీలో, సిపిఐ శాఖ మహాసభ విజయవంతంగా నిర్వహించారు. గుప్తా నగర్ కాలనీ సచివాలయం నుండి, ఇంద్రజిత్తు గుప్తా నగర్ శాఖ సిపిఐ కార్యకర్తలు, మహిళలు ,పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహిస్తూ, ఆ కాలనీ పరిసర ప్రాంతాల్లో, గుప్తా నగర్ కాలనీవాసులైన సులోచనమ్మ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలకు ఆహ్వానితులుగా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు బి కృష్ణ విచ్చేశారు. ఈ మహాసభల్లో సిపిఐ మండల కార్యదర్శి బి రాజు ఏఐటియుసి మండల కార్యదర్శి ఎం చిన్న రాముడు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామిలు హాజరైనారు. కార్యాలయ వాసులు ఎర్ర తోరణాలతో మహాసభ నిర్వహణలో అలంకరించి, ఎర్రజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో శాఖా మహాసభలు నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగానే కోడుమూరు నందు, తాము మహాసభలకు సిద్ధమయ్యామని, ఈనెల 22 వరకు శాఖ మహాసభలు కోడుమూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని చోట్ల పూర్తిచేసి ,22న గ్రామ శాఖలు ,పట్టణ శాఖలు, మండలాల శాఖలు పార్టీకి సంబంధించిన ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున కోడుమూరు పట్టణంలో నిర్వహిస్తున్నటువంటి, నియోజకవర్గస్థాయి మహాసభలకు హాజరై, విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఇలా మహాసభలు నిర్వహిస్తామని, నూతన నాయకత్వంతో పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు, కొత్త నాయకత్వాన్ని ఎన్నుకొని, రాష్ట్ర పార్టీ ,జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపును ఉద్యమాలను, అలాగే నియోజకవర్గ స్థాయిలో ఉన్నటువంటి, ప్రజా సమస్యల పైన, రైతుల సమస్యల పైన, వ్యవసాయ కూలీల సమస్యల పైన ,మహిళల సమస్యల పైన, అన్ని రకాల సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు ,పార్టీని పెంచేందుకు పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని ,కొత్త శాఖలను ఏర్పాటు చేసేందుకు, అందరూ పనిచేయాలని ,కార్యకర్తలు కూడా ,ఈ మహాసభల తదనంతరం ఉత్సాహంగా, పనిచేసే పార్టీ ప్రతిష్టను పెంచాలని వారు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ మహాసభలో ఇంద్ర గుప్తా నగర్ కాలనీకి సంబంధించిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖకార్యదర్శిగా సులోచనమ్మ, సహాయ కార్యదర్శిగా, రుక్మాంగదళ రెడ్డి ,బాలమ్మ ,శాఖ సమితి సభ్యులుగా రాజు సార్ , రజియాబి, మహాదేవి, సుంకమ్మ కోటకొండవెంకటలక్ష్మి, ఈరమ్మలలో తో పాటు 9మందితో నూతన శాఖ కమిటీని ఎన్నుకున్నారని వారు తెలిపారు. ఈ మహాసభలో ఇంద్రజిత్తు గుప్త నగర్ కాలనీవాసులైన, ఈశ్వరాచారి, వెంకటేశు ,బండి గోవిందు , సుధీర్, ఆటోరంగస్వామి , ఒలి, మహిళా కార్యకర్తలు అంజనమ్మ, పాతిమాభి హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు

# కోడుమూరు నూతన తాసిల్దార్ గా బి నాగరాజు బాధ్యతలు స్వీకరణ



మన గళం కోడుమూరు: కోడుమూరు మండలం నూతన తాసిల్దార్ గా బి. నాగరాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవిన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు. మద్దికేర నుండి బదిలీపై కోడుమూరుకి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన వెంకటేష్ నాయక్ గూడూరుకు బదిలీ అయ్యారు. అనంతరం రెవిన్యూ సిబ్బంది నూతన తాసిల్దార్ కు పుష్ప గుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలి

# మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్

మన గళం కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలోని షణ్ముఖ ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్ ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ బుధవారం తనిఖీ చేయడం జరిగినది. తనిఖీ ముఖ్య ఉద్దేశాలు ఐదు రకాల పత్తి విత్తన నమూనాలను సేకరించి నాణ్యత ప్రమాణాలను పరీక్షించుట కోసం అమరావతి సీట్ టెస్టింగ్ లాబరేటరీ కి పంపించడం జరిగినది ప్రతి రైతు కూడా విత్తనం తీసుకున్న తర్వాత బిల్లు తీసుకొని జాగ్రత్తగా ఉంచుకొని పంట నమోదు సమయంలో అగ్రికల్చర్ సిబ్బందికి చూపించుకున్న వారికి మాత్రమే పంట మోదు చేయబడును ఈ నియమము పత్తి వేసిన రైతులకు మాత్రమే డీలర్లు అన్ని రకాల విత్తనాలను మొలక శాతం చూసిన తర్వాతనే రైతులకు అమ్మ వలెను అధిక ధరలకు కానీ వేరే రకమైన విత్తనాన్ని రైతులకు అంటగట్ట రాదు అన్నదాత సుఖీభవ పథకం కి సంబంధించి రైతు సేవా కేంద్రాల్లో రైతులు వెళ్లి ఈ కేవైసీ ప్రతి రైతు కూడా చేయించుకోవాలి వారి గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో మాత్రమే ఈ కేవైసీ చేయించుకోవాలని వెల్లడించారు అప్పుడు వారి వారి అకౌంటులకు డబ్బులు జమ చేయబడుతాయి అని మండలంలోని రైతులకు తెలియజేశారు

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి



మన గళం డోన్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా కొనసాగుతున్నది. ఈ క్రమంలో డోన్ పట్టణ సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పన పనులకురూ.255.5 లక్షల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన మరియు మండల పరిధిలోని చిన్నపుదిల్లా ఎస్ గుండాల రహదారి తారు రోడ్డురూ 3.80 లక్షలతో నిర్మాణం చేపట్టిన తారు రోడ్డుకు ఎమ్మెల్యే కోట్ల ప్రారంభోత్సవం చేశారు.ప్యాపిలి మండలంలోని పెద్ద పుదిల్లా గ్రామంలో ఈరోజు గ్రామీణ పండుగలకు విలువనిస్తూ ఏరువాక పౌర్ణమి సందర్భంగా కాడి ఎద్దులతో విత్తనాలు నాటారురైతులతో ఆనందం ఆశలు పంచుకుంటూ ఎమ్మెల్యే వ్యవసాయానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. మరియుగార్లదిన్నె గ్రామంలో గార్లదిన్నె %-% బూరుగుల %-% కోన రహదారికి తారురోడ్డు వేసే పనులకు ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో రూ.3 కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ – "ప్రజల మౌలిక అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ముందడుగు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తోంది. ఈ రహదారి అభివృద్ధి పూర్తయిన తర్వాత ప్రజలకు సులభమైన రవాణా, వేగవంతమైన ప్రాప్యత లభిస్తుంది" అని తెలిపారు.ప్రతి గ్రామానికి రోడ్డు అనుసంధానంకల్పించాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె గ్రామం సీనియర్ టిడిపి నాయకుడు సిమా సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం డ్యాం ప్లంజ్ పూల్ అండర్వాటరీ వీడియోగ్రఫీ సర్వేను ప్రారంభించారు

మనగలం : శ్రీశైలం డ్యాం ప్లంజ్ పూల్ అండర్వాటరీ వీడియోగ్రఫీ సర్వేను బుధవారం నాడు ప్రారంభించారు.విశాఖ సీలైన్ ఆఫ్షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన 14 మంది నిపుణుల బృందం సభ్యులు అత్యాధునిక కెమెరాలతో నీటిలో దిగి ప్లంజ్ పూల్లోతు, విస్తీర్ణంపై వీడియో తీయనున్నా రు. 12 రోజులపాటు ఈ సర్వే కొనసాగ నుంది. 2009 వరదల సమయంలో శ్రీశై లం డ్యాం గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తే క్రమంలలో నీటి ఉధృత్తికి ముందు భాగా న్నఏర్పడిన గొయ్యి ప్రాంతాన్నే ఫంజ్ పూల్ అంటారు. దానివల్ల భవిష్యత్తులో డ్యాంకు ముప్పు తప్పదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ బృందంసూచించింది. ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ఫంజ్ పూల్ పై వివిధ కమిటీల అధ్యయ నం చేయించారు. భద్రతా దృష్ట్యా పూణేకి చెందిన శాస్త్రవేత్తల బృందం అధ్యయనం ముగిసిన వెంటనే విశాఖకు చెందిన సీలైన్ ఆఫ్ షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన 14 మంది నిపుణులతో నీటిలో ఏర్పడిన గుంతలను ఆధునిక కెమె రాలతో చిత్రీకరిస్తున్నారు. ప్లంజ్పూల్ లోతు, విస్తీర్ణం దెబ్బతిన్న సిలిండర్ల పరిస్థితి, యాప్రాన్ తదితర వాటిపై అండర్ వీడియోగ్రఫీ చేపడుతున్నారు.

# కుడా నిధులతో నిర్మించిన ఆర్.ఓ. మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

మన గళం,గూడూరు : బుధవారం గూడూరు మండలం గుడిపాడు గ్రామంలో గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం లో భాగంగా కుడా నిధులతో రూ.8 లక్షల గ్రాంట్ తో నిర్మించిన ఆర్.ఓ. మినరల్ ప్లాంటును న కర్నూలు డిసిసి బ్యాంక్ చైర్మన్డి విష్ణు వర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జిల్లాలో 7 రహదారి నిర్మాణలకు రూ.10.89 కోట్లు కేటాయింపు



**– సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ సిసి రోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్లు**

**– రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన రహదారి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం స్థానిక సంజీవ్ గేటు వద్ద సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు వివిధ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డిఈ శ్రీధర్ రెడ్డి, అదనపు మున్సిపల్ కమీషనర్ దాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన వివిధ రహదారి పనులు, ఇతర నిర్మాణ పనులకు అనుమతులు రావడం జరిగిందన్నారు. జిల్లాలో రహదారి పనులు, తదితర మొత్తం 7 పనులకు గాను రూ.10.89 కోట్లు కేటాయించారని, అదే విధంగా సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు నిర్మించనున్న సిమెంటు రోడ్లు నిర్మాణాలు చేయడానికి గాను రూ.4.5 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున రహదారి, తదితర నిర్మాణ పనులకు అనుమతులు వచ్చేందుకు కృషి చేసిన రహదారి, భవనాల మౌలిక సదుపాయాల మంత్రి జనార్ధన్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున కృత్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తైన సందర్భంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన 968 పనులకు గాను 102.62 కోట్లతో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 198 పనులకు రూ.206.14 కోట్లకు సంబంధించిన శంకుస్థాపన చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాలు పంచుకోవాలన్నారు. అంతకుముందు వివిధ పథకాల క్రింద కేటాయించిన రహదారి పనులకు సంబంధించిన శిలఫలఖాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ఆవిష్కరించారు.

# పుట్టిన తేదీ సరిచేసి కార్మికునికి న్యాయం చేయాలి

మన గళం,కర్నూలు : పుట్టిన తేదీ తప్పుగా నమోదు కావడం వలన తొందరగా రిటైర్డ్ కావలసిన పరిస్థితి ఏర్పడిందని పుట్టిన తేదీని సరిచేసి పోల్ టు పోల్ వర్కర్ కు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు కోరారు ఆస్పరి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న శివకుమార్ అనేటువంటి వర్కర్ గత 11 సంవత్సరాలుగా పనిచేస్తున్నాడని అయితే ఆయన పుట్టిన తేదీ 1990 కి బదులు 1965 గా నమోదు కావడం వలన రిటైర్మెంట్ కావలసిన పరిస్థితి ఏర్పడిందని పుట్టిన తేదీని సరిచేసి కార్మికునికి న్యాయం చేయవలసినదిగా కోరుతూ డి ఈ టెక్నికల్ ఓబులేసు గారికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు పి నాగరాజు నేటి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి భీమేష్ తదితరులు పాల్గొన్నారు




# కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుంది




– ఎస్ఎఫ్ఐ నేతల విమర్శ

మన గళం,కర్నూలు సిటి : విద్యారంగ సమస్యల పైన ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీసులో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుందని పండగలు చేసుకుంటున్నారని కానీ విద్యార్థులు మాత్రం ఈ సంవత్సర కాలంలో ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా దాదాపు 6 వేలకోట్ల బకాయలు ఉన్నాయని దానిద్వారా విద్యార్థులు పరీక్షలు రాయాలన్నా టిసిలు తీసుకోవాలన్న చాలా ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం మాత్రం పెండింగ్లో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం 17 ప్రభుత్వం మెడికల్ కాలేజీలు నిర్మాణం చెరిపడితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పది మెడికల్ కాలేజ్ లను ప్రైవేటుపరం చేయడంతో విద్యార్థులు ప్రజలు ప్రభుత్వ విద్యకు, వైద్యానికి దూరం అవుతారని కాబట్టి ఈ నిర్ణయని వెనక్కి తీసుకోవాలని అన్నారు. నిత్యం వలసలకు నిలయంగా మారిన కర్నూలు జిల్లాలకు ప్రత్యేకమై నిధులు కేటాయించి వలసల నివారణ చేయాలని విద్యార్థులకు స్పెషల్ స్కాలర్షిప్ పేరుతో 20 వేల రాయలు ఇవ్వాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్లు, కేజీబీవీలు, గురుకులాలు ఎక్కువ సీట్లు పెచ్చటం లేదా కొత్తగా ఏర్పాటు చేయటమైన చేయాలన్నారు. ఉన్నత విద్య విషయానికి వస్తె రాయలసీమ యూనివర్సిటీ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు కేటాయించకపోవటం వల్ల చాలా వెనుకబడిందన్నారు. కాబట్టి ఇప్పటికైనా నిధులు కేటాయించి ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రంలోని విద్యార్థులందరిని కలుపుకొని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి, ఉదయ్, శ్రీను జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంయుక్త, జిల్లా నాయకులు కాజా, అబ్బుబకరు, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310